
# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

బుధవారం 17 డిసెంబర్ 2025 పేజీలు 8

GOVERNMENT OF TELANGANA
REVENUE DEPARTMENT

From:
Gowtham Potru, I.A.S.,
Collector & District Magistrate
Medchal - Malkajgiri District

To
The Commissioner &
Inspector General,
Registrations & Stamps Dept.,
Telangana State, Hyderabad.

Lr.No.:E1/POB/1355/2024, Dated.28.01.2025

Sub:- Lands - De-Notification - Medchal Malkajgiri District - Gandimaisamma-Dundigal Mandal - Gagillapur Village - Bhoodhan Lands in Sy.No.138, 139, 140, 141, 142, 143, 144, 145, 146, 147, 148, 150, 151, 155, 161 & 165 - Extent Ac.77-19 Gts - Certain NOCs issued and removed from prohibited properties - Proposal submitted to the Government for cancellation of NOCs - To Stop further registrations - Request - Reg.


Ref:- 1) Application received in TM 15 module vide application Nos 2400020459 &2400020458
2) This office Lr.No.even, dated. 28 .01.2025 addressed to the Principal Secretary to Govt., Revenue Dept., Telangana.

&&&&&&

I invite kind attention to the references cited, wherein through the reference 1st cited (2) applications have been received in Dharani Portal in TM-15 module for removal of Sy.No.s 150/RUUU extent Ac.1-05Gts and Sy.No.151/UU extent Ac 0-1150 Gts from prohibited properties list situated at Gagillapur village, Dundigal-Gandimaisamma Mandal. The reports have been received from the Tahsildar, Dundigal Gandimaisamma and RDO, Malkajgiri Division that on verification of SRO, Prohibited properties list, Sy.No.150 and Sy.No.151 is listed under Prohibited property vide GOMs No. 286 dated 09.03.2005 vide LR.No. E1/MDL/D1/1532/2017 dated 24.07.2024 & E5/4730/2013/Quthbullapur/Gagillapur dated 25.09.2013 and on verification of attachments an extent of Ac.0-24 Gts in Sy.No.150 and an extent of Ac.1-07 Gts in Sy.No.151 are recorded as Bhoodhan. Further the RDO, Malkajgiri Division and Tahsildar, Dundigal Gandimaisamma Mandal submitted that on verification of letter of Telangana Bhoodhan Yagna Board addressed to the District Collector, Medchal-Malkajgiri District vide Lr.No TBTB/A/85/2019 dt: 14.03.2022 the land in respect of Sy.No.s 150 (0-24) Sy.No.151 (1-07) are Bhoodhan lands and since the lands applied for removal from prohibited properties are not covered under Bhoodhan lands the same were recommended for removal from the Prohibited properties.

It is submitted that the available records have been verified and it is submitted that the following lands (that were claimed as Bhoodhan Lands) were issued NOC and have been removed from Dharani Portal under TM-15 module.

భూదాన్ భూమిలో "ఎన్‌వోసి"లు, రిజిస్ట్రేషన్‌ల రద్దుకు కలెక్టర్ లేఖ..



OFFICE OF THE DISTRICT REGISTRAR MEDCHAL-MALKAJGIRI 1640/2025 25 FEB 2025 INWARD

Office of the Commissioner and Inspector General of Registration and Stamps, Telangana, Hyderabad.

Memo No.G2/1094/2025 Dated:18.02.2025

Sub:-Registration and Stamps Department - De-Notification - Medchal-Malkajgiri District - Gandimaisamma-Dundigal Mandal, Gagillapur Village - Bhoodhan Lands in Sy.No's.138, 139, 140, 141, 142, 143, 144, 145, 146, 147, 148, 150, 151, 155, 161 & 165 - Extent Ac.77-19 Gts - Certain NOCs issued and removed from prohibited properties Proposal submitted to the Government for cancellation of NOCs - Communicated for necessary action - Reg.

Ref:-Collector and District Magistrate, Medchal-Malkajgiri District Lr.No.E1/POB/1355/2024, Dated: 28.01.2025.

***

Attention of the District Registrar, Medchal-Malkajgiri is invited to the reference cited (Copy enclosed). The District Collector, Medchal-Malkajgiri has forwarded list of Bhoodhan Lands pertaining to Medchal-Malkajgiri District. The same are communicated herewith.

Accordingly, the District Registrar, Medchal-Malkajgiri is instructed to take further action for entering the same in Prohibited Properties list U/s 22-A of Registration Act, 1908 and report compliance by 23-02-2025.

Encl: As above.

Sd/-S.D.Twinkle Joan,
for Commissioner and Inspector General of
Registration and Stamps, Telangana, Hyderabad.

To
The District Registrar, Medchal-Malkajgiri.

Copy to: The Deputy Inspector General, Medchal-Malkajgiri.

//f.b.o//

Superintendent

"కమిషనర్ అండ్ ఇన్స్పెక్టర్ జనరల్ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్.. రిజిస్ట్రార్‌కి ఆదేశాలు..

కంప్లైంట్ రాకుండా కట్టుకోమని చెప్పారని మంగళవారం పిల్లర్ల పనులు ఇదే..బౌరంపేట్..



# "కంప్లైంట్‌లు" రాకుండా "కట్టుకోండి"..!

## భూ కబ్జాదారుల పట్ల ఉదాసీనత..! రెవెన్యూ బంపర్ ఆఫర్..?

- పనులు నిలిపివేస్తే చర్యలు తీసుకున్నట్టేనా.? లేక కాస్త గ్యాపిచ్చి కట్టకోమని అర్థమా..?
- సోమవారం దుండిగల్ ఎమ్మార్వో ఆఫీసుకు వెళ్ళిన కబ్జాదారులు ఎవరిని కలిశారు..?
- కాంగ్రెస్ నేత ఫోన్ కాల్‌తో, కంప్లైంట్ రాకుండా కట్టుకోమని చెప్పినట్టు సమాచారం.
- హామీ ఇచ్చిన బాధ్యతలేని అధికారి ఎవరు..?ప్రభుత్వ జీతాలు సరిపోవడం లేదా..?
- తహాశీల్దార్ దృష్టికి తీసుకెళ్ళినా చర్యల్లేవు..! ఆర్ఐలకు అండగా ఉన్నది తహాశీల్దారేనా..?
- భూ కబ్జాల నియంత్రణకై జిపివోల నియామకం, ఉత్తుత్తిదేనా ఎమ్మార్వో సారు..!
- దొమ్మర పోచంపల్లి సర్వే నెం.120 ప్రభుత్వ భూముల్లో కబ్జాలకు అండగా ఒకరు..?
- బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో అక్రమ కట్టడాల దందాకు, మరొకరు..
- గాగిల్లాపూర్ భూదాన్ భూముల్లో అక్రమ షెడ్ల పనులు నిలిపేసినా..పనులు ఎలా సాధ్యం..?
- భూదాన్ భూముల పరిరక్షణపై కలెక్టర్ ఉత్తర్వులను దుండిగల్ రెవెన్యూ బేఖాతర్..

-2లో

- ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసమే "జిపివో"ల నియామకం తలకిందులైందా..?
- రెవెన్యూ అధికారి హామీతో బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో యధేచ్ఛగా పనులు..
- పనులు నిలిపివేశామని చెప్పిన బౌరంపేట్ "జిపివో" ప్రకాష్.. చర్యలపై స్పష్టత లేదు..
- దుండిగల్ మండలంలో ఆర్ఐల సౌజన్యం తో ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు..?
- అక్టోబర్ 11న ఆర్ఐ కూల్చివేతల తర్వాత చర్యల ఊసేలేదు,కారణం సెటిల్మెంట్‌లేనా.?
- డి.పోచంపల్లి సర్వే నెం.120లో అక్రమ కట్టడాలపై ఆర్ఐ చర్యల ప్రస్తావనే లేదు..
- గాగిల్లాపూర్ భూదాన్ భూమిలోని అక్రమ షెడ్లపై సహకరించే ధోరణితో సమాధానం..

పనులు నిలిపివేసిన భూదాన్ భూమిలో షెడ్డు ప్రారంభంలో ఇలా ఉంది..







గాగిల్లాపూర్ భూదాన్ భూమిలో పనులు నిలిపివేసినా, దర్జాగా షెడ్డు నిర్మాణ పనులు..

ఏ క్షణాన తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందో కానీ..! అధికారంలో ఏ పార్టీ ఉంటే..!ఆ ఆపార్టీ గల్లి నాయకుల సిఫార్సులకు కూడా, అధికారులు ప్రాధాన్యత ఇస్తున్నారు.. ఈ ప్రక్రియలో కోట్లు విలువచేసే ప్రభుత్వ భూములని కబ్జాదారులకు అప్పణంగా కట్టబెడుతున్నారు.. దుండిగల్ గండిమైసమ్మ మండలంలో తహాశీల్దార్‌లు మారినా, రెవెన్యూ అధికారుల తీరు మారడం లేదు.. భూ కబ్జాల విషయంలో ఇంతకు ముందు కంటే, కాస్త ఎక్కువగానే సహకరిస్తున్నట్టు తెలుస్తుంది.. కబ్జాలు నియంత్రించడంలో జిపివో(విఆర్‌వో)లు కూడా విఫలం అవుతున్నారు.. అయినా జిపివోలు ఆర్ఐ, తహాశీల్దార్ లను, మీరి చర్యలు తీసుకోలేరు కదా..! ఈ కబ్జాలకు సహకరించేదే వాళ్ళు.. దుండిగల్ మండలంలో భూ పరిరక్షణ కష్టమే..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, డిసెంబర్ 16:

# యూరియా బ్లాక్ మార్కెట్‌కు చెక్..
# కొనుగోళ్ల కోసం ప్రత్యేక యాప్



- ఇకపై యాప్‌లోనే యూరియా
- యూరియా పక్కదారి పట్టకుండా సర్కార్ కొత్త ప్లాన్
- పంటల సర్వేకు జర్మనీ కంపెనీతో తుది దశలో చర్చలు

హైదరాబాద్ పెన్ పవర్:రాష్ట్రంలో యూరియా కొనుగోళ్ల కోసం త్వరలోనే ఒక ప్రత్యేక మొబైల్ యాప్‌ను తీసుకురానున్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. యూరియా అక్రమంగా బ్లాక్ మార్కెట్‌కు, పరిశ్రమలకు తరలిపోకుండా నేరుగా రైతులకే అందేలా ఈ చర్యలు చేపడుతున్నట్లు

-3 లో

# మా ఆదివాసీ దేవుళ్ల జోలికొస్తే
# ఊరుకునేది లేదు

- రెండు విడతల పంచాయతీ ఎన్నికలు విజయవంతంగా పూర్తయ్యాయన్న మంత్రి
- ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటిందన్న సీతక్క
- పూర్తిస్థాయి నిధులు గ్రామాలకు అందాలనే ఉద్దేశంతో ఎన్నికలు నిర్వహించినట్లు వెల్లడి

-3 లో




# "కంప్లైంట్‌లు" రాకుండా "కట్టుకోండి"..!



గాగిల్లాపూర్ భూదాన్ భూమిలో, పాక్షిక చర్యలతో ఆర్ఐ సహకారం.. నేటికీ ఇలాగే..



బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో ఆర్ఐ సౌజన్యంతో, నాగరాజు నిర్మాణం..



దొమ్మర పోచంపల్లి సర్వే నెంబర్ 120 ప్రభుత్వ భూమిలో..


















- మొదటి పేజీ తరువాయి

మేడ్చల్ జిల్లా దుండిగల్ గండిమైసమ్మ మండలం నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన రాజేశ్వర్ రెడ్డి, వెంటనే, దొమ్మర పోచంపల్లి సర్వే నెం.120/28 ప్రభుత్వ భూమిలో సుమారు 7-8 ఏళ్ళుగా నివాసం ఉంటున్న వారి 28 ఇళ్ళను నిర్దాక్షిణ్యంగా కూల్చేశారనే విమర్శలు గుప్పుమన్నాయి..! ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు అయినందున తహశీల్దార్‌ను అభినందించిన వారు లేకపోలేదు.. ఇంతవరకు బాగానే ఉంది.. ఆతర్వాత ఈ మద్యలోనే సర్వే నెం.120 ప్రభుత్వ భూమిలో, పలుచోట్ల ఆర్ఐ అండతో నూతనంగా వెలుస్తున్న అక్రమ కట్టడాలపై, తహశీల్దార్ స్పందించక పోవడంలో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి..? వార్తా కథనాలు వచ్చినా పనులు నిలిపి వేశామని చెబుతున్న అధికారులు చర్యలు తీసుకోక పోవడానికి కారణం..? అటు బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలోనూ, అక్టోబర్ 11న ఆర్ఐ కూల్చేసిన ఐదు అక్రమ నిర్మాణాలు.. ఆతర్వాత మళ్ళీ నిర్మించినా ఆర్ఐ పట్టించుకోలేదు.. మొదట్లో కూల్చివేతలతో భయాందోళనకు గురిచేసి, తర్వాత బేరం కుదుర్చుకున్నారా..? కింది స్థాయి రెవెన్యూ సిబ్బందితో, అక్రమ కట్టడాల దందా చేసే వాళ్ళు మధ్యవర్తిత్వం విహస్తున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి.. అందుకు షరీఫ్ అనే వ్యక్తి అక్రమ నిర్మాణం జేసిబితో ఫోటోషూట్ చర్యలు నిదర్శనం..

## కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్..


దుండిగల్ గండిమైసమ్మ మండలం గాగిల్లాపూర్ భూదాన్ భూమిలో అక్రమ నిర్మాణాలపై మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఉన్నప్పటికీ..! భూదాన్ భూమిలో అక్రమ షెడ్ల విషయం లోనూ పనులు నిలిపి వేశామని, చెప్పినప్పటికీ..! షెడ్ల నిర్మాణాలకు ఆర్ఐ సహకరమేనా, తహశీల్దార్ పాత్ర కూడా ఉందా..? పనులు నిలిపివేశామని సమాధానం చెబుతున్న అధికారులు, చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు..? కాస్త గ్యాపు ఇచ్చి మళ్ళీకట్టుకోమని అర్ధమా..? అందుకే "బౌరంపేట్-దొమ్మర పోచంపల్లి-గాగిల్లాపూర్" లో పనులు నిలిపివేసిన అక్రమ నిర్మాణాల్లో యధేచ్ఛగా పనులు కొనసాగటం దేనికి సంకేతం..? భూ పరిరక్షణలో రెవెన్యూ వైఫల్యంగా భావించాలా..?

## గాగిల్లాపూర్ భూదాన్ భూమిపై కీలక ఆదేశాలు..

మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా గండిమైసమ్మ - దుండిగల్ మండలం గాగిల్లాపూర్ గ్రామ పరిధిలోని భూదాన్ భూములపై ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీచేసింది.. గాగిల్లాపూర్‌లోని 16 సర్వే నెంబర్‌లలో ఉన్న మొత్తం 77. 19 ఎకరాల భూదాన్ భూములకు సంబంధించి గతంలో జారీ చేసిన కొన్ని ఎన్ఓసీలు రద్దు చేయాలంటూ ప్రతిపాదనతో ఈ భూముల జాబితాను జిల్లా కలెక్టర్ రిజిస్ట్రేషన్ శాఖకు పంపించడంతో, వాటిని రిజిస్ట్రేషన్ చట్టం- 1908లోని సెక్షన్ 22-ఎ ప్రకారం మళ్లీ నిషేధిత జాబితాలో చేర్చాలని జిల్లా రిజిస్ట్రార్‌కు స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి. తీసుకున్న చర్యలపై 23 ఫిబ్రవరి 2025లోపు నివేదిక సమర్పించాలని కూడా ఆదేశించారు. భూదాన్ భూములు ప్రభుత్వ నియంత్రణలోనే ఉండాలన్న ఉద్దేశంతో అక్రమ రిజిస్ట్రేషన్లు, లావాదేవీలకు అడ్డుకట్ట వేయడమే ఈ చర్యల ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ స్పష్టం చేశారు..



సర్వే నెంబర్ 120 ప్రభుత్వ భూమిలో..



డి.పోచంపల్లి సర్వే నెం.120.. ప్రభుత్వ భూమి

## భూదాన్ భూములపై కలెక్టర్ స్పష్టత..

మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా, గండిమైసమ్మ - దుండిగల్ మండలం పరిధిలోని గాగిల్లాపూర్ గ్రామంలో భూదాన్ భూముల్లో పలు సర్వే నెంబర్‌లపై జారీ చేసిన "ఎన్‌వోసి"లు రద్దుచేసి, తదుపరి రిజిస్ట్రేషన్‌లను నిలిపివేయాలని, మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ రిజిస్ట్రేషన్‌లు అండ్ స్టాంపుల శాఖ కమిషనర్ ఇన్‌స్పెక్టర్ జనరల్‌కు 28 జనవరి 2025 తేదీన లేఖ రాశారు. ఈ లేఖలో గాగిల్లాపూర్ గ్రామ పరిధిలోని భూదాన్ భూముల డీనోటిఫికేషన్ అంశాన్ని వివరించారు.. గాగిల్లాపూర్ సర్వే నెంబర్‌లు 138, 139, 140, 141, 142, 143, 144, 145, 146, 147, 148, 150, 151, 155, 161 మరియు 165లలో మొత్తం 77.19 ఎకరాల భూదాన్ భూములు ఉన్నాయి..



డి.పోచంపల్లి సర్వే నెంబర్ 120 ప్రభుత్వ భూమి..

# సిరిసిల్ల భూపతి నగర్‌లో శ్మశానవాటిక స్థలం కబ్జాకు కన్నేసిన నాయకుడు

## గ్రామస్తుల ఆందోళన....



**రాజన్న సిరిసిల్ల పెన్ పవర్::**సిరిసిల్ల జిల్లా మున్సిపల్ పరిధిలోని భూపతి నగర్‌లో వందలాది సంవత్సరాలుగా గ్రామ ప్రజల అంత్యక్రియలకు వినియోగిస్తున్న శ్మశానవాటిక భూమిని కబ్జా చేసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భామని కుంటకు ఎదురుగా ఉన్న ఈ స్థలాన్ని, తమ తాతల, ముత్తాతలు , తండ్రుల కాలం నుండి అంటే సుమారు 100/150 .... సంవత్సరాలుగా వినియోగిస్తున్నామని గ్రామపెద్దలు చెబుతున్నారు గత రెండు సంవత్సరాలుగా బొడ్ల వెంకటేష్ అనే వ్యక్తి ఈ శ్మశానవాటిక భూమి తనదంటూ దౌర్జన్యానికి దిగుతున్నాడని, తమ అంత్యక్రియల హక్కుకు భంగం కలిగిస్తున్నాడని గ్రామస్తులు వాపోతున్నారు.మూడు రోజుల క్రితం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి మరణించగా శవ కార్యక్రమాలు బొడ్ల వెంకటేష్ దౌర్జన్యంగా శ్మశానవాటికలోకి ప్రవేశించి, ట్రాక్టర్‌తో ఆ ప్రాంతాన్ని దున్నించడం కలకలం రేపింది. ఈ ఘటనతో మృతుడి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు గతంలో ఈ భూమి వివాదంపై గ్రామస్తులు మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు అప్పటి కమిషనర్, సంబంధిత శాఖ అధికారులు స్థలాన్ని సర్వే చేసి, అది శ్మశానవాటిక కోసమే ఉద్దేశించిన భూమి అని నిర్ధారించి, వాడుకోమని చెప్పినట్లు గ్రామస్తులు తెలిపారు. అధికారులు సర్వే చేసి స్పష్టత ఇచ్చినా కూడా బొడ్ల వెంకటేష్ తన అఘాయిత్యాలను కొనసాగిస్తున్నాడని వారు మండిపడుతున్నారు.వందలాది సంవత్సరాల నుండి అంత్యక్రియలు జరుపుతున్న ఈ పవిత్రమైన శ్మశానవాటిక భూమిని కూడా కబ్జా చేయాలని చూస్తున్న బొడ్ల వెంకటేష్‌పై అధికారులు, ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకుని చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. శ్మశానవాటిక భూమికి చట్టబద్ధమైన రక్షణ కల్పించి, తమకు న్యాయం చేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు

# యువతను బానిస చేసే మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడుదాం....డివైఎఫ్ఐ




**దేవనకొండ డిసెంబర్ 16: పెన్ పవర్:**యువతను యువశక్తిని బానిసలుగా, వ్యసనపరులుగా మార్చే మాదక ద్రవ్యాలకు వ్యతిరేక పోరాటాలలో యువత ముందుండాలని భారత ప్రజాతంత్ర యువజన సంఘం ( డివైఎఫ్ఐ) పోరాటాలకు అండగా నిలవాలని డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు మహేంద్ర, ఉపాధ్యక్షులు కే.బీ నాగేంద్ర,వీరేంద్ర నాయుడు లు పేర్కొన్నారు.... మంగళవారం నాడు దేవనకొండ మండల కేంద్రంలో డివైఎఫ్ఐ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం సంఘం మండల ఉపాధ్యక్షులు జి ఎన్ ఆర్ నాగేంద్ర అధ్యక్షతన జరిగింది .ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దురాశతో కొంతమంది స్వలాభం కోసం చేస్తున్న డ్రగ్స్, గంజాయి వ్యాపారాల వలన యువత బానిసలుగా మారి సమాజానికి, కుటుంబానికి వ్యతిరేకంగా మారుతున్నారని డ్రగ్స్ కు దూరంగా యువత ఉండాలని వారు పేర్కొన్నారు డ్రగ్స్ పై అవగాహన కల్పించేందుకు అధికారులు కలిసి రావాలని అదేవిధంగా మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా కఠినంగా అధికారులు వ్యవహరించాలని వారు పేర్కొన్నారు త్వరలో మండల వ్యాప్తంగా భారత ప్రజాతంత్ర యువజన సంఘం (డివైఎఫ్ఐ )ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు... అదేవిధంగా మండలంలోని మౌలిక సదుపాయాలు కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారని గ్రామీణ ప్రాంతాల అంతర్గత రోడ్లు అధ్వాన పరిస్థితిలో ఉన్నాయని గ్రామాల్లో సి.సి రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ లేక సరైన విద్యుత్ సదుపాయం అందక ప్రజలు తీవ్ర ఇక్కడ గురవుతున్నారని మౌలిక సదుపాయాలు త్వరలో డివైఎఫ్ఐ అన్ని గ్రామాల్లో సర్వే చేసి మండల వ్యాప్తంగా దశల వారి ఆందోళన కార్యక్రమానికి శ్రీకారం చూస్తుందని వారి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు రవితేజ రంగస్వామి రాముడు లోకయ్య తదితరులు పాల్గొన్నారు

## యూరియా బ్లాక్ మార్కెట్‌కు చెక్..

# కొనుగోళ్ల కోసం ప్రత్యేక యాప్

- మొదటి పేజి తరువాయి

ఆయన స్పష్టం చేశారు. మీడియాతో ఈరోజు నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన ఈ కీలక విషయాలను పంచుకున్నారు.

పత్తి అమ్మకాల కోసం ప్రవేశపెట్టిన 'కపాస్ కిసాన్' యాప్ వంద శాతం విజయవంతమైందని, అదే స్ఫూర్తితో యూరియా యాప్‌ను రూపొందిస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ యాప్‌పై రైతు వేదికల ద్వారా రైతుల అభిప్రాయాలు సేకరించామని, వారి నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాలేదని అన్నారు. స్లాట్ బుకింగ్ వంటి విషయాల్లో రైతులకు సహాయం అందించేందుకు రైతు వేదికల వద్ద ఏఈవోలు అందుబాటులో ఉంటారని భరోసా ఇచ్చారు. కొందరు కేవలం రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసమే విమర్శలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.అదే సమయంలో, పంటల సర్వే కోసం శాటిలైట్ టెక్నాలజీని వినియోగించేందుకు జర్మనీకి చెందిన ఒక సంస్థతో చర్చలు తుది దశలో ఉన్నాయని తుమ్మల తెలిపారు. ఈ ఒప్పందం ఖరారైతే, వాస్తవంగా పంట సాగు చేసిన భూమికే 'రైతు భరోసా' సహాయం అందించే అవకాశం ఉంటుందని చెప్పారు.

కొండలు, గుట్టల వంటి సాగు చేయని భూములకు భరోసా నిలిపివేసి, ఆ నిధులను ఫసల్ బీమా యోజన వంటి పథకాలకు మళ్లిస్తే రైతులకు మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ అంశాలపై త్వరలో కేబినెట్‌లో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు.

## మా ఆదివాసీ దేవుళ్ల జోలికొస్తే ఊరుకునేది లేదు: మంత్రి సీతక్క హెచ్చరిక

**హైదరాబాద్ పెన్ పవర్:**మా ఆదివాసీ దేవుళ్ల జోలికి వచ్చినా, మా అస్థిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసినా ఊరుకునేది లేదని తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క హెచ్చరించారు. ఈరోజు ఆమె మీడియాతో మాట్లాడుతూ, సమ్మక్క–సారలమ్మ జాతర, ఆదివాసీ సంస్కృతి, ఆత్మగౌరవంపై తప్పుడు వ్యాఖ్యలు చేసి, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని మండిపడ్డారు. ఇలాంటి వాటిని తాము సహించేది లేదని స్పష్టం చేశారు. ఇళ్ల విషయంలో బీఆర్ఎస్ నాయకులు కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.తెలంగాణలో రెండు విడతల్లో ఇప్పటి వరకు 8,566 పంచాయతీల్లో ఎన్నికలు విజయవంతంగా పూర్తయ్యాయని అన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటిందని ఆమె అన్నారు. గ్రామాలకు పూర్తిస్థాయి నిధులు అందాలనే ఉద్దేశంతో ఎన్నికలు నిర్వహించినట్లు తెలిపారు. బీసీ కులగణన ఆధారంగా 42 శాతం రిజర్వేషన్ లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వంపై పోరాటం కొనసాగుతూనే ఉంటుందని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి పది ఇళ్లయినా ఇవ్వలేదని బీఆర్ఎస్ పార్టీని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ఏడాదిన్నర కాలంలో కొన్ని వేల ఇళ్లను ఇచ్చిందని అన్నారు. మహిళలకు చీరలు, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, పేద పిల్లలకు గ్రూప్–1, గ్రూప్–2 ఉద్యోగాలు వస్తే కొందరికి కళ్లమంటగా మారిందని విమర్శించారు. కొంతమంది నీచమైన రాజకీయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ముగ్గురు ఇంటి దొంగల అరెస్టు

**సికింద్రాబాద్: పెన్ పవర్:**ఇళ్లలో దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. నిందితుల నుండి 31 లక్షల విలువైన బంగారు,వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు ఉత్తర మండల డీసీపీ రష్మీ పెరుమాళ్ తెలిపారు. బోయిన్ పల్లి కి చెందిన శ్రీధర్ అనే ఆభరణాల వ్యాపారి ఇంట్లో పనిమనిషిగా ఉన్న మాధవి, ఆమె భర్త కృష్ణయ్య లు పక్కా ప్రణాళిక ప్రకారం పలు దఫాలుగా బంగారు ఆభరణాలను, బిస్కెట్లను దొంగతనం చేసినట్లు పోలీసులు గుర్తించారు. దొంగతనం చేసిన సొమ్మును కరిగించి విక్రయిస్తున్న క్రమంలో పోలీసులు పట్టుకున్నట్లు తెలిపారు. మరొక కేసులో మచ్చ బొల్లారం ప్రాంతానికి చెందిన సింధు అనే మహిళ ఇళ్లలో పనిచేస్తూ బంగారు ఆభరణాలను అపహరించినట్లు ఉత్తర మండల డీసీపీ రష్మీ పెరుమాళ్ తెలిపారు. బొల్లారంలో నివాసం ఉంటే సుజాత అనే మహిళ ఇంట్లో 15 తులాల బంగారు, వంద తులాల వెండి ఆభరణాలు అల్మర లో కనిపించకపోవడంతో ఆమె పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఇంట్లో పనిమనిషిగా ఉన్న సింధును విచారించగా దొంగతనం చేసినట్లు వెల్లడైంది. ఈ కేసులో ఆమెను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.ఇలాంటి దొంగతనాలను అరికట్టాలంటే ఇళ్లలో పని మనుషులను చేర్చుకునే ముందు వారి గురించిన పూర్తి సమాచారం తెలుసుకోవాలని సూచించారు. కాలానుగుణంగా విలువైన వస్తువులను తనిఖీ చేసుకుని అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కోరారు.

# ఓటు హక్కు వినియోగించుకోవాలి

**నేడు మూడో ఫేజ్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి**
**ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**



**రాజన్న సిరిసిల్ల: పెన్ పవర్:** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మూడో ఫేజ్ ఎన్నికల్లో అర్హులందరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు ఎల్లారెడ్డిపేట గంభీరావుపేట, వీర్నపల్లి, ముస్తాబాద్ మండలాల్లో మూడో ఫేజ్ ఎన్నికలు నిర్వహించనున్న సందర్భంగా వీర్నపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని మంగళవారం పరిశీలించి అధికారులు, సిబ్బందితో మాట్లాడారు అధికారులు, సిబ్బందికి ఏర్పాటు చేసిన ఆహార పదార్థాలను పరిశీలించారు ఎల్లారెడ్డిపేట జూనియర్ కళాశాల ఆవరణలో ఇంచార్జి కలెక్టర్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడారు. ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, ముస్తాబాద్, వీర్నపల్లి మండలాల్లో ఈ నెల 17 వ తేదీన బుధవారం గ్రామ పంచాయతీ ల్లో సర్పంచ్ స్థానాలకు 80, వార్డుల్లో 551 స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నామని వెల్లడించారు. ఎన్నికలకు నాలుగు మండలాల్లో కలిపి మొత్తం 914 మంది ప్రిసైడింగ్ అధికారులు ఓపీఓలు 1,244 మంది విధులు నిర్వర్తించనున్నారని తెలిపారు క్రిటికల్, సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఉంటుందని తెలిపారు. ఎఫ్ ఎస్ టీ, ఎస్ ఎస్ టీ టీంలు, ఎన్నికల అధికారులు, సిబ్బందికి ఇప్పటికే పలుమార్లు శిక్షణ ఇచ్చామని వెల్లడించారు. ఎస్ ఈ సీ నిబంధనల ప్రకారం విధులు నిర్వర్తించాలని సూచించారు బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు ఇంక ఇతర సామగ్రి సరి చూసుకోవాలని సూచించారు డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన వాహనాల్లోనే ఎన్నికల సామగ్రి తరలించాలని స్పష్టం చేశారు ఓట్ల లెక్కింపు, పోస్టల్ బ్యాలెట్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు

ఉదయం 07.00 గంటల నుంచి మధ్యాహ్నం 01.00 గంటల వరకు పోలింగ్ ఉంటుందని వివరించారు మధ్యాహ్నం 02.00 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ఉంటుందని వివరించారు ఓటర్లు అందరూ తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు ఎన్నికలు నిష్పక్షపాతంగా, స్వేచ్ఛగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు పరిశీలనలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, జడ్పీ డిప్యూటీ సీఈవో గీత, మండల ప్రత్యేక అధికారులు క్రాంతి కుమార్, అఫ్జల్ బేగం, తహసీల్దార్లు ముక్తార్ పాషా, సుజాత ఎంపీడీఓలు శ్రీ లేఖ, సత్తయ్య నటరాజ్, ఎంపీఓలు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ప్రతి జిల్లాలో సర్పంచుల కోసం లీగల్ సెల్ ఏర్పాటు

**కరీంనగర్, డిసెంబర్ 16, పెన్ పవర్:**

రాష్ట్రంలో కొత్తగా ఎన్నికైన సర్పంచులను ఇబ్బంది పెట్టాలని చూస్తే సహించేది లేదని, వారి రక్షణ కోసం ప్రతి జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ తరఫున ప్రత్యేక న్యాయ విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి గెలుపొందిన నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గెలిచిన అభ్యర్థులను అభినందిస్తూ, వారికి భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు.

సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన బిఆర్ఎస్ మద్దతుదారులు కాంగ్రెస్ పార్టీ బెదిరింపులకు భయపడవద్దని కేటీఆర్ భరోసా ఇచ్చారు. “మిమ్మల్ని సస్పెండ్ చేస్తాం, ఇబ్బంది పెడతాం అని ఎవరైనా అధికారులు గానీ, పాలకపక్ష నేతలు గానీ బెదిరిస్తే ఒక్క క్షణం కూడా ఆలోచించకండి. వెంటనే పార్టీని సంప్రదించండి. మీ కోసం ప్రతి జిల్లాలో లీగల్ సెల్ ఏర్పాటు చేస్తున్నాం. అరగంటలో పార్టీ యంత్రాంగం మీకు అండగా నిలుస్తుంది, కోర్టు ద్వారా మన హక్కుల కోసం కొట్లాడుదాం” అని కేటీఆర్ స్పష్టం చేశారు. రాజ్యాంగబద్ధంగా గ్రామాలకు రావాల్సిన ఫైనాన్స్ కమిషన్ నిధులను ఎవరూ ఆపలేరని, ఆ నిధులు సాధించుకునే బాధ్యత తాము తీసుకుంటామని హామీ ఇచ్చారు.కేవలం రెండేళ్ల పాలనలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని కేటీఆర్ విమర్శించారు. రైతుబంధు, రుణమాఫీ, పెన్షన్లు, మహిళలకు తులం బంగారం వంటి హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో 40 నుండి 70 శాతం స్థానాల్లో బిఆర్ఎస్ మద్దతుదారులు గెలవడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. సూర్యాపేట జిల్లాలో మల్లయ్య యాదవ్ హత్య, తిప్పర్తిలో కిడ్నాప్ వంటి ఘటనలను ప్రస్తావిస్తూ.. కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి పంచాయతీ ఎన్నికల్లో ప్రచారం చేసిన ప్రజల వ్యతిరేకత నుంచి కాంగ్రెస్‌ని కాపాడలేకపోయారని కేటీఆర్ అన్నారు. సర్పంచులు కేవలం పదవులను అలంకారప్రాయంగా కాకుండా, గ్రామ అభివృద్ధికి సాధనంగా వాడుకోవాలని కేటీఆర్ సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ పూర్తయిన వెంటనే, గెలిచిన సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలకు పంచాయతీరాజ్ చట్టం, విధులు, హక్కులపై అవగాహన కల్పించేందుకు నిపుణులతో ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహిస్తామని కేటీఆర్ వెల్లడించారు. మిగిలిన విడత ఎన్నికల్లోనూ పార్టీ శ్రేణులు కష్టపడి గులాబీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. దేశ జనాభాలో కేవలం 3 శాతం ఉన్న తెలంగాణ, కేంద్రం ప్రకటించిన ఉత్తమ పంచాయతీ అవార్డుల్లో 30 శాతం కైవసం చేసుకుందని, ఇది కేసీఆర్ పాలన దక్షతకు నిదర్శనమని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ రికార్డును దేశంలో ఏ రాష్ట్రం కూడా సాధించలేదని అన్నారు.

# యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ ఖమ్మం డివిజనల్ కార్యాలయ జప్తు

**ఖమ్మండిసెంబర్ 16, పెన్ పవర్**

యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీని జప్తు చేస్తూ జిల్లా కోర్టు తీర్పునిచ్చింది. 2019లో కోదాడలో తమ కూతురు అల్లుడు ఓ రోడ్డు ప్రమాదంలో మరణించగా దానిపై ఇన్సూరెన్స్ నష్టపరిహారం ఇవ్వలేదని కోర్టులు ఆశ్రయించారు బాధితులు. 2021లో కోర్టు బాధితులకు నష్టపరిహారం ఇవ్వాలని తీర్పునిచ్చింది. ఇన్సూరెన్స్ కంపెనీ చుట్టూ ఎంత తిరిగినా తమకు నష్టపరిహారం ఇవ్వకపోవడంతో మరొకసారి కోర్టును ఆశ్రయించారు బాధితులు. కోర్టు తీర్పును లెక్కచేయని ఇన్సూరెన్స్ ఆఫీస్ ను అటాచ్ చేస్తూ జిల్లా కోర్టు తీర్పునిచ్చింది. దీంతో జుడిషియల్ డిపార్ట్మెంట్ అధికారులు యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ ఖమ్మం డివిజనల్ కార్యాలయాన్ని జప్తు చేసారు.

## కూకుట్ పల్లిలో వైసీపీ ధర్నాలు

**కరీంనగర్, డిసెంబర్ 16, పెన్ పవర్:** వైఎస్ఆర్‌సీపీ తెలంగాణలో రాజకీయాలు చేస్తోంది. అయితే తెలంగాణ మొత్తం కాదు. హైదరాబాద్‌లోనే. అంటే.. హైదరాబాద్ మొత్తం కూడా కాదు. కూకట్ పల్లిలో మాత్రమే .. ఇంకా చెప్పాలంటే.. కూకట్ పల్లిలో ఓ ఏరియాలో మాత్రమే వైసీపీ రాజకీయాలు చేస్తోంది. వైఎస్ఆర్ విగ్రహం ఉన్న చోట తరచూ ధర్నాలు చేస్తున్నారు. సంతకాల సేకరణ కార్యక్రమాలు చేపడుతున్నారు. అయితే అక్కడ ధర్నాలు చేసేది.. సంతకాలు సేకరించేది తెలంగాణ రాజకీయాల కోసం కాదు.. ఏపీ రాజకీయాల గురించే. కాస్త విచిత్రంగా ఉన్నా వైసీపీ.. ఏపీ రాజకీయాలను హైదరాబాద్‌లో చేస్తోందని అర్థం చేసుకోవచ్చు. కేపీహెచ్‌బీలోని వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద వైసీపీ అధికార ప్రతినిధి షర్మిల, కారుమూరి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్.. మరికొంత మంది కలిసి ధర్నా చేశారు. మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడిపై ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి వేధిస్తోందని.. అన్యాయంగా జైలుకు పంపుతోందని .. వెంటనే విడుదల చేయాలని ఈ ధర్నా చేశారు. పిన్నెల్లి అరెస్టుకు..కూకట్ పల్లికి సంబంధం లేదు కానీ.. వైసీపీ నేతలు అక్కడ ధర్నా చేసేశారు. సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ముందే అదే ప్రాంతంలో ఏపీలో వైసీపీ చేపట్టిన సంతకాల సేకరణ ఉద్యమాన్ని నిర్వహించారు. ఏపీలో మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తున్నారంటూ కోటి సంతకాలను వైసీపీ సేకరించింది. ఏపీతో పాటు హైదరాబాద్ లోనూ ఈ కార్యక్రమాన్ని వైసీపీ నిర్వహించింది. శ్యామల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కూడా వచ్చారు. అప్పుడే చాలా మంది ఏపీలో రాజకీయానికి తెలంగాణలో సంతకాలు సేకరించడం ఏమిటని సెటైర్లు వేశారు. ఇప్పుడు పిన్నెల్లిని అరెస్టు చేయడంతో మరోసారి ఆయన కోసం అక్కడే ధర్నా చేశారు. అయితే వైసీపీ నేతల తీరు మాత్రం కొంత మందికి విచిత్రంగా ఉంది. ఏపీ రాజకీయాల కోసం కూకట్ పల్లిలో వైసీపీ బ్రాంచ్ ను ప్రారంభించారని సెటైర్లు వేస్తున్నారు. వైసీపీ అధికార ప్రతినిధిగా ఉన్న శ్యామలతో పాటు కారుమూరి వెంకటరెడ్డి, మరికొంత మంది వైసీపీ నేతలు కూకట్ పల్లిలో నివాసం ఉంటారు. వారు ప్రతి దానికి హైదరాబాద్ నుంచి ఏపీకి వెళ్లి ధర్నా చేయడం సమయం వృధా అని.. కూకట్ పల్లిలోనే వైఎస్ఆర్ విగ్రహం వద్ద ధర్నాలు చేసి.. సోషల్ మీడియాలో, మీడియాలో ప్రచారం చేసుకుంటే సరిపోతుందని అనుకుంటున్నారు. అందుకే .. కూకట్ పల్లిలో ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నారని చెబుతున్నారు. షార్ట్ కట్ రాజకీయాలు అంటే ఇవేనని.. వారి తీరు నచ్చని వారు సెటైర్లు వేస్తున్నారు.

## ధనుర్మాస పూజలకు ఆలయ ప్రాంగణంలో ఏర్పాట్లు

**అలేఖ్య తిరుమలతాజా మాజీ కౌన్సిలర్.**

**హైదరాబాద్ పెన్ పవర్:** వనపర్తి జిల్లా. కేంద్రంలోని శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాస వ్రత మహోత్సవ లకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మరియు శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి ఆశ్రమం నుండి శ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి ధనుర్మాస దార్మిక ప్రవచనాలు చేయుట గురించి విచ్చేస్తున్న సందర్భంగా ఆలయం చుట్టూ మున్సిపల్ సిబ్బందితో తగు ఏర్పాట్లు చేస్తూ పరిశీలిస్తున్న మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఉంగ్ల%శీ% తిరుమల్ విశేషంగా జరిగే ధనుర్మాస మహోత్సవాలకు మరియు జీయర్ స్వామి ప్రవచనాల కార్యక్రమాలలో పాల్గొని స్వామి వారి కృప కటాక్షాలు పొందాలని కోరుతున్నాము.

## కవిత ఆరోపణలు...ఐడీపీఎల్ భూములపై విచారణకు ఆదేశం

**హైదరాబాద్, డిసెంబర్ 16 పెన్ పవర్:** నగరంలోని కూకట్‌పల్లిలోని సర్వే నంబర్ 376లో ఉన్న, రూ. 4 వేల కోట్ల విలువైన ఐడీపీఎల్ భూములపై తెలంగాణ ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. ఈ భూముల కబ్జా విషయంలో స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత పరస్పరం ఆరోపణలు చేసుకోవడం తెలిసిందే. మాధవరం కృష్ణారావు భూములు కబ్జా చేశారని, ఎన్నో అక్రమాలు, అవినీతికి పాల్పడ్డారని జాగృతి జనం భాటలో భాగంగా మాజీ ఎమ్మెల్సీ కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ క్రమంలో దీనిపై స్పందించిన తెలంగాణ ప్రభుత్వం విలువైన ఐడీపీఎల్ భూముల కబ్జా ఆరోపణలపై సమగ్ర విచారణకు నిర్ణయం తీసుకుంది. కూకట్‌పల్లిలోని రూ. 4 వేల కోట్ల విలువైన ఐడీపీఎల్ భూములపై తెలంగాణ ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. ప్రభుత్వం నిర్ణయంపై కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్పందించారు. తాను సీఎం రేవంత్ రెడ్డిని, ప్రభుత్వాన్ని ఐడీపీఎల్ భూములపై విచారణ జరిపించాలని కోరారని ట్విస్ట్ ఇచ్చారు. అన్ని ఆధారాలు ప్రభుత్వానికి ఇచ్చానని, తన కోరిక మేరకు రాష్ట్ర ప్రభుత్వం విచారణకు ఆదేశించడాన్ని స్వాగతిస్తానన్నారు. ప్రభుత్వ విచారణలోనైనా ఐడీపీఎల్ భూములపై అక్రమాలు, కబ్జాలు చేసింది ఎవరో తేలుతుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. ఐడీపీఎల్ అనేది కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఒక పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్ (%ూాఖ%). ఇది గతంలో దేశంలో ఔషధాల ఉత్పత్తిలో కీలక పాత్ర పోషించడం తెలిసిందే. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో ఉన్న ఈ సంస్థకు చెందిన భూములు దశాబ్దాలుగా అనేక వివాదాలకు, కబ్జా ఆరోపణలకు కేంద్రంగా మారాయి. ఈ భూములు మార్కెట్ విలువ పరంగా చాలా విలువైనవిగా ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ సంస్థ కావడం, కాలక్రమేణా సంస్థ మూతపడటం లేదా బలహీనపడటం వల్ల ఈ ఖాళీ భూములపై కన్నేసి కొందరు కబ్జాలు చేశారని ఆరోపణలు వస్తున్నాయి. గతంలోనూ ఈ భూముల విషయంపై ఆరోపణలు వచ్చాయి. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ఐడీపీఎల్ భూములపై విజిలెన్స్ విచారణకు ఆదేశాలు జారీ చేయడంతో ఈ భూముల వాస్తవ పరిస్థితి, కబ్జాలు, అందులో ప్రమేయం ఉన్నవారి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

## సాజిద్ హైదరాబాద్ వాసే

**హైదరాబాద్ పెన్ పవర్:**ఆస్ట్రేలియా కాల్పుల ఘటన నిందితుడు సాజిద్పై తెలంగాణ డీజీపీ కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. సాజిద్ అక్రమ్ హైదరాబాద్ వాడేనని తెలిపింది. బీకామ్ చదివిన సాజిద్ 27 ఏళ్ల క్రితం ఆస్ట్రేలియా వెళ్లాడు. యూరోపియన్ యువతి వెనెరా గ్రోసోను సాజిద్ వివాహం చేసుకున్నాడు. ఆస్ట్రేలియాకు వలస వెళ్లాక సాజిద్ భారత్కు 6 సార్లు వచ్చాడు. సాజిద్కు నవీద్ అనే కుమారుడితో పాటు కుమార్తె ఉందని తెలిపింది.

## మావోయిస్ట్ పార్టీ కి మరోదెబ్బ

## ములుగు జిల్లా మావోయిస్టు అగ్రనేత దామోదర్ అరెస్టు



**హైదరాబాద్ పెన్ పవర్:** పార్టీ కి మరోదెబ్బ తాకింది. మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి బడే చుక్కారావు అలియాస్ దామోదర్ పోలీసులకు చిక్కారు. ఆదిలాబాద్ నుండి సేఫ్ జోన్ వెళుతుండగా పోలీసులకు చిక్కినట్లు సమాచారం . పట్టుబడ్డ దామోదర్ తో పాటు 15 మంది మావోయిస్టులు సిర్పూర్ కాగజ్నగర్ పోలీసుల అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది . వారిలో 9 మంది మహిళ మావోయిస్టులు ఏడుగురు పురుషులు ఉండగా వారిని హైదరాబాద్ లోని తెలంగాణ డీజీపీ కార్యాలయానికి తరలించారు.

# ఆస్ట్రేలియా నిందితుల కేరాఫ్ హైదరాబాద్...?

**హైదరాబాద్, డిసెంబర్ 16, పెన్ పవర్:** ఆస్ట్రేలియాలోని ప్రసిద్ధ బాండీ బీచ్‌లో డిసెంబర్ 14 సాయంత్రం జరిగిన దారుణమైన షూటింగ్ ఘటనలో 15 మంది మరణించగా, 24 మందికి గాయాలయ్యాయి. దాడి చేసినవారిని తండ్రికొడుకులు అయిన సజీద్ అక్రమ్, నవీద్ అక్రమ్ గా గుర్తించారు. సజీద్ ఘటనాస్థలంలోనే పోలీసుల కాల్పుల్లో మరణించాడు. నవీద్ గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విరిద్దరూ మొదట పాకిస్తాన్ నుంచి వలస వచ్చారని అనుకున్నారు. కానీ వారు భారత్ లోని హైదరాబాద్ నుంచి వచ్చినట్లుగా తాజాగా గుర్తించారు. సజీద్ అక్రమ్ హైదరాబాద్‌కు చెందినవాడు. 1998లో స్టూడెంట్ వీసాపై ఆస్ట్రేలియాకు వెళ్లాడు. అక్కడ క్రిస్టియన్ మహిళను పెళ్లి చేసుకున్న తర్వాత కుటుంబం అతనితో సంబంధాలు తెంచుకుందని ఇక్కడి అతని బంధువులు చెబుతున్నారు. సజీద్ తల్లి ఇప్పటికీ హైదరాబాద్‌లో నివసిస్తున్నారు. అనారోగ్యంతో ఉన్నప్పటికీ అతను ఆమె గురించి ఎన్నడూ అడిగి తెలుసుకోలేదని సోదరుడు తనను సంప్రదించిన మీడియా ప్రతినిధులకు చెబుతున్నాయి. ఆస్తి పంపకాల కోసమే ఓ సారి సజీద్ హైదరాబాద్ వచ్చినప్పుడు సోదరులతో గొడవ పడినట్లుగా తెలుస్తోంది. అధికారులు కుటుంబాన్ని సందర్శించి వివరాలు సేకరించారు. మిగతా కుటుంబ సభ్యులను కూడా ప్రశ్నించనున్నారు. సజీద్ తండ్రి సౌదీ అరేబియాలో ఉపాధి కోసం వెళ్లాడు. అక్కడి నుంచి తిరిగి వచ్చిన తర్వాత హైదరాబాద్‌లో అపార్ట్‌మెంట్ కొనుగోలు చేశాడు. డిసెంబర్ 14న బొండి బీచ్ సమీపంలోని పార్క్‌లో హనుక్కా ఉత్సవాలు జరుగుతున్నాయి. ఇద్దరు షూటర్లు ఫుట్‌బ్రిడ్జ్ నుంచి కాల్పులు ప్రారంభించారు. ఒకరు నలుపు దుస్తులు, మరొకరు తెలుపు ప్యాంట్ ధరించి ఉన్నారు. దాడి మొదలై మూడు నిమిషాలకు 43 ఏళ్ల అహ్మద్ అల్-అహ్మద్ అనే వ్యక్తి ఒక షూటర్‌ను వెనుక నుంచి దాడి చేసి ఆయుధాన్ని లాగేశాడు. అతను గాయపడ్డాడు కానీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతన్ని “హీరో”గా కొనియాడుతున్నారు. పోలీసులు షూటర్లతో కాల్పులు జరిపి సజీద్‌ను అక్కడే చంపారు. నవీద్‌ను గాయపరిచారు. సజీద్‌కు ఆరు ఆయుధాలకు లైసెన్స్ ఉంది. దాడికి ముందు తండ్రి-కొడుకు ఫిలిప్పీన్స్‌కు వెళ్లి 28 రోజులు ఉన్నారు. ఆ ప్రయాణం దర్యాప్తు చేస్తున్నారు. కారులో ఇస్లామిక్ స్టేట్ జెండాలు, బాంబులు దొరికాయి. దీంతో ఉగ్రవాద శిక్షణ కోసం వెళ్లి వచ్చారని అనుమానిస్తున్నారు.

### అసలేం జరిగిందంటే

ఫిలిప్పీన్స్ ఇమ్మిగ్రేషన్ బ్యూరో తెలిపిన వివరాల ప్రకారం.. నిందితుడు సాజిద్ అక్రమ్ (50) ఇండియన్ పాస్‌పోర్ట్ ఉపయోగించి ఫిలిప్పీన్స్‌లోకి వచ్చినట్టు తెలిపారు. అతడు కుమారుడు, మరో నిందితుడైన నవీద్ అక్రమ్ (24) ఆస్ట్రేలియా పాస్‌పోర్ట్‌తో ప్రయాణించారని, ఇద్దరూ నవంబరు 1న సిడ్నీ నుంచి వచ్చి నవంబరు 28 వరకు ఉన్నారని పేర్కొన్నారు. ఇమ్మిగ్రేషన్ విభాగం అధికార ప్రతినిధి డానా సాండోవోల్ మాట్లాడుతూ... సాజిద్, నవీద్‌లు తాము దావో నగరానికి వెళ్తున్నామని డిక్లరేషన్ ఇచ్చి, సిడ్నీకి రిటర్న్ టికెట్లు బుక్ చేసుకున్నారని తెలిపారు. సాజిద్ అక్రమ్ భారత్ పాస్‌పోర్ట్, అతడి కుమారుడు నవీద్ ఆస్ట్రేలియా పాస్‌పోర్ట్‌లను ఉపయోగించారని చెప్పారు. ఇస్లామిక్ స్టేట్‌తో సంబంధం ఉన్న నెట్‌వర్క్‌లు ఫిలిప్పీన్స్‌లో పనిచేస్తున్నాయని తెలిసింది. ఆ దేశ దక్షిణ ప్రాంతంలో ఇవి కొంత ప్రభావాన్ని చూపాయి. 2017 మరావి ముట్టడి సమయంలో ప్రభావం చూపిన ఉగ్రమూక దక్షిణ మిండానావో ద్వీపంలో ప్రస్తుతం బలహీనపడి చిన్న సమూహాలకే పరిమితమైంది. ‘ప్రాథమిక నివేదికలు ఐఎస్ ప్రేరణతో జరిగిన ఉగ్రదాడిని సూచిస్తున్నాయి.. తండ్రీకొడుకులే ఈ ఘాతుకానికి పాల్పడ్డారు’ అని ఆస్ట్రేలియా ఫెడరల్ పోలీస్ కమిషనర్ క్రిస్సీ బారెట్ మీడియాకు తెలిపారు. కాగా, సాజిద్ హైదరాబాద్‌లోనే పాస్‌పోర్ట్ పొందినట్టు గుర్తించారు. స్టూడెంట్ వీసాతో 1998 నవంబరులో ఆస్ట్రేలియాకు వెళ్లిన అతడు.. 2001లో పార్ట్నర్ వీసా, 2002లో రెసిడెంట్ రిటర్న్ వీసా పొందాడని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. ఐరోపాకు చెందిన మహిళ వెనరా గ్రోసాను వివాహం చేసుకున్న సాజిద్‌కు కుమారుడు నవీద్, కుమార్తె ఉన్నారని, వారికి ఆస్ట్రేలియా పౌరసత్వం ఉందని చెప్పారు. గత 25 ఏళ్లలో కేవలం ఆరుసార్లు మాత్రమే సాజిద్ అక్రమ్ హైదరాబాద్‌కు వచ్చి వెళ్లాడని అన్నారు. 2017లో తన తండ్రి మరణించినప్పుడు వచ్చినా అంత్యక్రియలకు మాత్రం హాజరుకాలేదు, తర్వాత 2022లో టోలిచౌక్‌లోని తమ ఆస్తులను అమ్ముకోడానికి వచ్చాడని డీజీపీ వివరించారు. ఇప్పటికీ సాజిద్ వద్ద ఇండియన్ సాప్‌పోర్ట్ ఉందన్నారు. హైదరాబాద్‌లో బీకామ్ చదివిన సాజిద్‌పై ఇక్కడ ఎటువంటి క్రైమ్ రిక్షార్డులు లేవని వివరించారు.

# బీఆర్ఎస్ సమావేశం 21వ తేదీకి వాయిదా

**హైదరాబాద్, డిసెంబర్ 16, పెన్ పవర్:** డిసెంబర్ 19న జరగాల్సిన బీఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం, బీఆర్ఎస్ ఎల్పీ (శాసనసభాపక్ష) సమావేశాలు వాయిదా పడ్డాయి. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు ఈ నెల 21వ తేదీకి పార్టీ కీలక సమావేశాలను వాయిదా వేసినట్లు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు తెలిపారు. పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ సమావేశాలు వాయిదా వేసినట్లు తెలిపారు. ఈ నెల 19వ తేదీతో పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ముగియనున్నాయి. ఈ కారణంగా, కీలక సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ సభ్యులు కూడా పాల్గొనేందుకు వీలుగా ఈ సమావేశాన్ని కేసీఆర్ వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ప్రతిపక్షనేత కేసీఆర్ అధ్యక్షతన ఈ నెల 21వ తేదీన తెలంగాణ భవన్ వేదికగా నిర్వహించే బీఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసన సభ్యులు పాల్గొననున్నారు.జల వివాదా లు, ప్రజా ఉద్యమాలపై బీఆర్ఎస్ సమావేశంబీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ ఎల్పీ, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సంయుక్త సమావేశం తెలంగాణ భవన్‌లో ఈ నెల 21వ తేదీన మధ్యాహ్నం 2 గంటల నుండి జరగనుంది. ఈ సమావేశం సందర్భంగా ప్రధానంగా కృష్ణా గోదావరి జలాల విషయంలో తెలంగాణ రాష్ట్రానికి, గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన నీటిపారుదల ప్రాజెక్టులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరిపై చర్చించనున్నారు. దానితోపాటు, ఆంధ్రప్రదేశ్ గోదావరి, కృష్ణా జలాలను కొల్లగొడుతున్నా, దానిని అడ్డుకునే విషయంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందనే అంశంపై చర్చిస్తారు. తెలంగాణ ప్రజల, రైతాంగ సాగునీటి హక్కులను కాపాడుకోవడానికి మరో ప్రజా ఉద్యమం తప్పదని పార్టీ భావిస్తోంది. తదుపరి నిర్వహించబోయే తెలంగాణ ప్రజా ఉద్యమాలకు సంబంధించి ఈ విస్తృతస్థాయి సమావేశంలో చర్చించనున్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం 91 టీఎంసీలు కేటాయించింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు కేవలం 45 టీఎంసీలు ఇస్తే చాలని కేంద్రానికి చెప్పడం బాధాకరమని బీఆర్ఎస్ విమర్శిస్తోంది. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి 45 టీఎంసీలకు అంగీకరిస్తూ కేంద్రం వద్ద మోకరిల్లడం రాష్ట్ర రైతుల ప్రయోజనాలను తాకట్టు పెట్టడమేనని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి రాష్ట్రానికి తీవ్రమైన అన్యాయం చేయడమేనని ఆరోపించింది. తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యంగా పాలమూరు, రంగారెడ్డి, నల్గొండ ప్రజలు, రైతాంగ ప్రయోజనాలు దెబ్బతింటున్నాయని విమర్శించారు. తెలంగాణ నుంచి ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఉండి కూడా ఒక్కరు కూడా దీనిపై మాట్లాడకపోవడం బాధాకరం అని, బీజేపీ పార్టీయే తెలంగాణ ప్రయోజనాలకు, రైతాంగ ప్రయోజనాలకు గండి కొడుతున్నదని బీఆర్ఎస్ పేర్కొంది.

**ప్రత్యక్ష పోరాటాలకే కేసీఆర్ ప్రాధాన్యత**

తెలంగాణ రాష్ట్రానికి సాగునీటి విషయంలో కేంద్ర బీజేపీ చేస్తున్న అన్యాయాన్ని గానీ, కావేరి తదితర నదుల అనుసంధానం పేరుతో ఆంధ్ర రాష్ట్ర జలదోపిడీకి సహకరిస్తున్న కేంద్ర బీజేపీ విధానాన్ని గానీ ఎదుర్కోవాలంటే, తెలంగాణ సమాజం మరొకసారి ప్రత్యక్ష పోరాటాలే మార్గమని కేసీఆర్ భావిస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వమే గనుక తిరిగి వచ్చి ఉంటే ఈపాటికి పాలమూరు ఎత్తిపోతల ప్రాజెక్టు నుంచి నీళ్లు అందేవని, ఆ ప్రాంత ప్రజలు, రైతాంగ ప్రయోజనాలు కాపాడబడేవని కేసీఆర్ అభిప్రాయపడ్డారు. కానీ, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం, పాలమూరు రంగారెడ్డి, నల్గొండ ప్రజల ప్రయోజనాల పట్ల పూర్తి నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శించడం వల్ల పూచిక పొల్లంత పని కూడా చేయలేకపోవడం వల్ల ఆ ప్రాంతం ప్రజలు, రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రెండేళ్లు గడిచినా తెలంగాణ రాష్ట్ర రైతాంగ ప్రయోజనాలను నిర్లక్ష్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ఇంకా తెలంగాణ సమాజం మౌనం వహించదని బీఆర్ఎస్ పేర్కొంది. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు, కృష్ణా జలాలలో కేవలం 45 టీఎంసీలు ఒప్పుకోవడం అనేది ఘోరం, దుర్మార్గం అన్నారు. సాగునీరు, తెలంగాణ రైతాంగ ప్రయోజనాలను కాపాడే విషయంలో బీఆర్ఎస్ పార్టీ ఎన్నటికీ రాజీ పడబోదని స్పష్టం చేసింది.

# రాబోయేది బి.ఆర్.ఎస్ ప్రభంజనం



**వనపర్తి పెన్ పవర్:**రెండవ విడత నూతన సర్పంచు విజేతలకు ఘన సన్మానం.గెలిచిన సర్పంచ్ కు శుభాకాంక్షలు,అభినందనలు తెలిపినమాజీ మంత్రి నిరంజన్ రెడ్డి . మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి రెండవ విడత సర్పంచ్ ఎన్నికలలో గెలుపొందిన వనపర్తి మండల నాగమ్మ తాండ బి.ఆర్.ఎస్ సర్పంచ్, రాజి గోవింద నాయక్, మరియు ఉప సర్పంచ్ హనుమంతు నాయక్, మరియు వార్డు సభ్యులను ఘనంగా సన్మానించి అభినందించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి.ఆర్.ఎస్ పార్టీకి అద్భుతమైన విజయాన్ని అందించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

అధికార పార్టీ అరాచకాలకు దౌర్జన్యాలకు ఎదురొడ్డి వీరోచితంగా పోరాడిన నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీపై ఉన్న వ్యతిరేకత ఈ ఎన్నికలలో ప్రస్ఫుటించిందని రాబోయేది బి.ఆర్.ఎస్ ప్రభుత్వము అని స్పష్టమైందని అన్నారు.గెలిచిన సర్పంచులు కష్టపడి పని చేసి ప్రజల మన్ననలు పొందాలని విజ్ఞప్తి చేశారు. రాబోవు ప్రభుత్వంలో అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా నాయకులు,మండల అధ్యక్షులు,మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మూడవ చివరి విడత ఎన్నికలకు పటిష్టమైన పోలీసు భద్రత

## జిల్లా ఎస్పీ సునిత రెడ్డి

**వనపర్తి: పెన్ పవర్:** అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా కఠిన పర్యవేక్షణ.ప్రశాంత ఎన్నికల కోసం రాత్రింబవళ్లు విధుల్లో పోలీసులు.గ్రామ పంచాయతీ చివరి ఘట్టం మూడవ విడత ఎన్నికలు జిల్లాలో పూర్తిగా ప్రశాంతంగా, నిర్భయంగా, పారదర్శకంగా జరిగేలా పోలీసుశాఖ అత్యంత పటిష్టమైన భద్రతా ప్రణాళికను అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి, ఐపీఎస్. తెలిపారు.

మొదటి, రెండవ విడతల ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా విజయవంతంగా ముగియడంలో పోలీసు అధికారులు, సిబ్బంది ప్రదర్శించిన క్రమశిక్షణ, అప్రమత్తత ప్రశంసనీయమని పేర్కొన్నారు. అదే స్థాయిలో మూడవ విడతలో పెబ్బేర్ పానగల్ వీపనగండ్ల చిన్నంబావి శ్రీరంగాపూర్ మండలాలలో మొత్తం 87 గ్రామపంచాయతీలకు గాను 06 గ్రామపంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. మిగిత మొత్తం 81 గ్రామపంచాయతీలకు 1300 మంది పోలీసు అధికారులు సిబ్బందిచే ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని రకాల పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని ప్రతి



ఒక్కరు బాధ్యతతో విధులు నిర్వహించి ఎన్నికల విజయానికి తోడ్పడాలని ఆమె కోరారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..మూడవ విడత ఎన్నికల సందర్భంగా పోలింగ్, కౌంటింగ్, ఫలితాల వెల్లడి వరకు ఎన్నికల భద్రత అనేది సమష్టి బాధ్యతని విధుల్లో ఉన్న సిబ్బంది సమయస్ఫూర్తితో, అప్రమత్తంగా వ్యవహరించాలని, పోలింగ్ ప్రారంభం నుంచి ఫలితాల వెల్లడి వరకు ప్రతి నిమిషం జిల్లావ్యాప్తంగా పోలీసుల కఠిన పర్యవేక్షణ కొనసాగుతుందని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా జిల్లా వ్యాప్తంగా 1300 మంది పోలీసు సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పూర్తి రక్షణతో పాటు 163 %దీచీూా% (144 సెక్షన్) ను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. సమస్యాత్మక, సున్నిత ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా బృందాలు, మొబైల్ ప్యాట్రోలింగ్, చెక్‌పోస్టులు నిరంతరం పనిచేస్తున్నాయని వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు ఎలాంటి భయం లేకుండా ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసు శాఖ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని, ప్రతి పోలింగ్ కేంద్రంలో సహాయక సిబ్బంది అందుబాటులో ఉంటారని ప్రజాస్వామ్యాన్ని బలపరిచే ఈ కీలక సమయంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని, ఎలాంటి అనుమానాస్పద ఘటనలు కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు. శాంతియుత ఎన్నికలు భద్రమైన ప్రజాస్వామ్యం లక్ష్యంగా పోలీసు సిబ్బంది రాత్రింబవళ్లు అంకితభావంతో విధులు నిర్వహిస్తున్నారని ఎస్పీ తెలిపారు. విజయోత్సవ ర్యాలీలు, బైక్ ర్యాలీలు, డీజేలు, బాణాసంచాకు ఎలాంటి అనుమతి లేదని స్పష్టం చేశారు

# అసలు రైతులకు శిక్ష.. కౌలు రైతులపై కక్ష



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంటి నుండే యూరియా బుకింగ్ అనే నిర్ణయం కూడా అనుమానాస్పదంగా ఉంది. దళారులు రైతుల పేర్ల మీద యూరియా బుక్ చేసే అవకాశం ఉంది. నిరక్షరాస్యులైన రైతులు, స్మార్ట్ ఫోన్ వాడడం రాని రైతులకు ఈ నిర్ణయంతో ఇబ్బందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు.

ఏజెన్సీ ప్రాంతాల్లో నెట్ వర్క్ లేని చోట సమస్యను ఎలా పరిష్కరిస్తారు? యూరియా వాడకంపై రైతులకు అవగాహన కల్పించకుండా సర్కారు పిల్లిమొగ్గలు వేస్తోందని అన్నారు. మొదట కొన్ని జిల్లాల్లో పైలట్ ప్రాజెక్టుగా అమలుచేయకుండా మొత్తం రాష్ట్రంలో అమలు చేయాలనుకోవడం అనాలోచిత చర్య . యూరియా ధర కన్నా రైతులకు రవాణా కిరాయి అధిక భారం పడేలా సర్కారు చర్యలు ఉన్నాయి. ఆధార్, పట్టాదార్ పాసుబుక్కు, ఓటీపీ, ఇదంతా ఓ ప్రహసనంగా ఉంది. కేసీఆర్ పాలనలో రాజులా బతికిన రైతు, కాంగ్రెస్ పాలనలో సాగు నుండి పంట అమ్మకాల వరకు అవస్థలు ఎదుర్కొంటున్నాడు. అధికారంలోకి వస్తే ఎకరాకు రూ.15 వేల రైతు భరోసా అన్నారు. దానిని రూ.12 వేలకు కుదించి నాలుగు సార్లు ఎగ్గొట్టారని అన్నారు.కౌలు రైతులకూ రైతు భరోసా అని చెప్పి వారికి మొండి చేయి చూపించారు. ధాన్యం క్వింటాలుకు రూ.500 బోనస్ అన్నారు. దాని జాడనే లేకుండా పోయింది. పాత బకాయిలు ప్రభుత్వం ఎప్పుడు ఇస్తుందో అని రైతులు ఎదురుచూస్తున్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపై కక్ష కట్టింది. అందుకే అడుగడుగునా అవాంతరాలు సృష్టిస్తున్నారు. యూరియా పంపిణీ కోసం యాప్ విధానం అమలులోకి తేవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అయన అన్నారు.

# బేకరీలో షాపింగ్ సందడి

**హైదరాబాద్ పెన్ పవర్:** క్రిస్మస్, కొత్త సంవత్సరం, సంక్రాంతి. ఇలా వరుస పండుగలు వస్తున్న వేళ...హైదరాబాద్ బేకరీలో షాపింగ్ సందడి కొనసాగుతోంది. వినియోగదారుల్ని ఆకట్టుకునేందుకు దుకాణదారులు... క్రిస్మస్ ట్రీలు, విద్యుత్ దీపాలతో తమ షాపులను అలంకరించారు. హైదరాబాద్ లోని సుభాన్ బేకరీ వినియోగదారులు క్రిస్మస్, న్యూఇయర్ కు కేక్ లకు ఉండే గిరాకీ దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక ఆఫర్లు ప్రకటించారు. క్రైస్తవులకు పవిత్రమైన పండగ క్రిస్మస్, వారం రోజుల ముందు నుంచే క్రిస్మస్‌కి కావాల్సిన అన్ని వస్తువులు కొనుగోలు చేస్తున్నారు. దీంతో నగరంలో ఉన్న షాపింగ్ మాల్స్ మార్కెట్లు ముఖ్యంగా బేకరీలు కళకళలాడుతున్నాయి. ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా పలు షాపుల్లో క్రిస్మస్ కేకులు ప్రత్యేకంగా తయారు చేసి విక్రయిస్తున్నారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర నూతన వాహనాన్ని ప్రారంభించిన సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ



**సత్తెనపల్లి, పెన్ పవర్:**సత్తెనపల్లి పట్టణం రఘురామ్ నగర్ ప్రజావేదిక నందు ముప్పాళ్ల మండలానికి చెందిన స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర నూతన వాహనాన్ని సత్తెనపల్లి శాసన సభ్యులు కన్నా లక్ష్మి నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ బాధ్యతగా మీ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని అన్నారు.

గత ప్రభుత్వంలో చెత్త పై పన్ను వేశారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చెత్త పై పన్ను తొలగించారు అన్నారు.

స్వచ్ఛాంధ్రకోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలి అన్నారు. ప్లాస్టిక్ కవర్లు ప్లాస్టిక్ డబ్బాల నివారణకు స్వచ్ఛందంగా ప్రజలు చైతన్యంతో కట్టడి చేయాలి అన్నారు. కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటాలి అన్నారు. ఈ కార్యక్రమం లో వివిధ హెూదాల్లో వున్న ప్రభుత్వ అధికారులు మరియు రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ వార్డు మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాలలో పర్యటించిన జనసేన మండల నాయకులు

**దేవనకొండ డిసెంబర్ 16 పెన్ పవర్:** ఆలూరు నియోజక వర్గం జనసేన పార్టీ ఇంచార్జి తెర్నేకల్ వెంకప్ప అదేశాల మేరకు దేవనకొండ మండలం గుమ్మరాళ్ల గ్రామం లో దేవనకొండ జనసేన మండల నాయకులు పర్యటించి అక్కడున్న సమస్యలు ప్రజలను అడిగి తెలుసుకున్నారు అక్కడున్న ప్రధాన సమస్య సీసీ రోడ్డు లేక చాలా ఇబ్బంది పడుతున్నాము అని తెలియజేశారు ఎలక్షన్ ప్రచారంలో భాగంగా గతంలో కూడా తెర్నేకల్ వెంకప్పకి చెప్పుకోవడం జరిగినది అని వారు తెలియజేశారు ప్రచారంలో భాగంగా మా గ్రామంలో ఇంతవరకు సిసి రోడ్లు లేవని తెలియజేసినప్పుడు తెర్నేకల్ వెంకప్ప మాట ఇచ్చిన ప్రకారం తొందర్లో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టి గ్రామ ప్రజల కు ఇచ్చిన మాట నెరవేరుస్తామని దేవనకొండ మండల నాయకులు ఆ గ్రామ ప్రజలకు తెలియజేశారు మీకున్న సమస్యలన్నీ తెర్నేకల్ వెంకప్ప అన్నా దృష్టికి తీసుకెళ్లి అతి తొందరలోనే రోడ్ల నిర్మాణం చేపట్టేలా చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో దేవనకొండ మండల కన్వీనర్ వీరేష్ జనసేన పార్టీ మండల నాయకులు నందు, రామ్ లక్ష్మణ , కృపాకర్ మరియు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది

# హత్య కేసులో ముగ్గురు అరెస్టు

**హైదరాబాద్ పెన్ పవర్:** టోలిచౌకి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన యువకుడి హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ఒక పురుషుడు, ఇద్దరు మహిళల పాత్రను నిర్ధారించి అరెస్టు చేశారు. పరారీలో ఉన్న మరో నిందితుడి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి...23 ఏళ్ల ఆటో డ్రైవర్ మహ్మద్ ఇర్ఫాన్ హత్యకు గురయ్యాడు. 14-12-2025 రాత్రి టోలిచౌకి పరిధిలోని మార్వా డెంటల్ హాస్పిటల్ ఆటో స్టాండ్ వద్ద జరిగిన గొడవలో నిందితుడు షేక్ బిలాల్ కత్తితో ఇర్ఫాన్ ఛాతీపై దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్నేహితులు ఆస్పత్రికి తరలించినప్పటికీ వైద్యులు మృతుడిగా ప్రకటించారు.

పోలీసుల దర్యాప్తులో, షేక్ బిలాల్ తన భార్యపై తప్పుడు పుకార్లు ప్రచారం చేస్తున్నారని భావించి ప్రతీకార భావంతో ఈ నేరానికి పాల్పడ్డట్లు వెల్లడైంది. ముందస్తు ప్రణాళికతో కత్తి కొనుగోలు చేసి కుటుంబ సభ్యులతో కలిసి బాధితుల కోసం వెతుకుతూ చివరకు ఈ హత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. 16-12-2025న గోల్కొండ అఫ్జర్ ఖాన్ కాలనీలో నిందితులు షేక్ బిలాల్, సనా బేగం, రుహి బేగంలను టోలిచౌకి పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రక్తపు మరకలతో ఉన్న కత్తి, బట్టలను స్వాధీనం చేసుకున్నారు. ఈ దర్యాప్తు సౌత్ వెస్ట్ జోన్ డీసీపీ జి. చంద్ర మోహన్ పర్యవేక్షణలో, టోలిచౌకి పీఎస్ ఇన్‌స్పెక్టర్ ఎల్. రమేష్ నాయక్ నేతృత్వంలో జరిగింది. పరారీలో ఉన్న నిందితుడు మొహమ్మద్ నవీద్‌ను త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.

# మెడికవర్ హాస్పిటల్స్ లో 'న్యూరో స్టెంటింగ్' ద్వారా పక్షవాతానికి చికిత్స

**హైదరాబాద్ పెన్ పవర్:**మెడికవర్ హాస్పిటల్స్ లో 'న్యూరో స్టెంటింగ్' ద్వారా 69 ఏళ్ళ మహిళ కొత్త జీవితం, అత్యంత క్లిష్టమైన మెదడు రక్తనాళాల సమస్యను అధిగమించిన వైద్యులు 69 ఏళ్ళ మహిళ తీవ్రమైన పక్షవాతంతో ) మెడికవర్ హాస్పిటల్స్ ఎమర్జెన్సీ విభాగానికి తీసుకోనిరావడం జరిగింది. అత్యంత క్లిష్టమైన మరియు ఆధునికమైన 'న్యూరో స్టెంటింగ్' చికిత్సను విజయవంతంగా అందించడం ద్వారా ఆమెను శాశ్వత వైకల్యం నుంచి రక్షించబడింది. ఈమెకు వచ్చిన పక్షవాతం (%Acute Ischemic Stroke%) చాలా అరుదైనది మరియు ప్రమాదకరమైనది. మెదడుకు రక్తాన్ని సరఫరా చేసే ముఖ్యమైన రక్తనాళం (Left Internal Carotid Artery) లో తీవ్రమైన అడ్డంకి ఏర్పడింది. దీనివల్ల మెదడులోని సున్నితమైన భాగాలకు రక్తప్రవాహం పూర్తిగా ఆగిపోయే ప్రమాదం ఏర్పడింది. దీనిని వైద్య పరిభాషలో 'వాటర్‌షెడ్ ఇన్ఫార్క్ట్' అంటారు. అధునాతన స్కానింగ్ ద్వారా సమస్యను వెంటనే గుర్తించడం జరిగింది. సమయానికి చికిత్స చేయకపోతే ఆమెకు శాశ్వతంగా వైకల్యం వచ్చే అవకాశం

లేదా ప్రాణాపాయం ఉండేది. రోగి ప్రాణాన్ని రక్షించడానికి, పక్షవాతం పునరావృతం కాకుండా నివారించడానికి వెంటనే న్యూరో స్టెంటింగ్ చికిత్స చేయాలని నిర్ణయించడం జరిగింది. 2025 నవంబర్ 13న, అత్యంత ఖచ్చితత్వంతో కూడిన Neuroform Atlas అనే అత్యాధునిక స్టెంట్‌ను ఉపయోగించి, అడ్డంకి ఏర్పడిన రక్తనాళాన్ని తెరిచి, మెదడుకు రక్తప్రవాహాన్ని పునరుద్ధరించారు. ఈ క్లిష్టమైన మరియు సురక్షితమైన ప్రక్రియను మెడికవర్ హాస్పిటల్స్, హైటెక్ సిటీలోని కన్సల్టెంట్ ఇంటర్వె న్షనల్ న్యూరాలజిస్ట్ డా. రంజిత్ విజయవం తంగా నిర్వహించడం జరిగింది. డా. రంజిత్ మాట్లాడుతూ, "వాటర్‌షెడ్ స్ట్రోక్స్ చాలా ప్రమాదకరమైనవి. మెదడులో కొన్ని ప్రాంతాలు "చివరి రక్త సరఫరా"పై ఆధారపడి ఉంటాయి. రక్తపోటు అకస్మాత్తుగా తగ్గినప్పుడు లేదా ప్రధాన రక్తనాళంలో తీవ్రమైన అడ్డంకి ఏర్పడినప్పుడు, ఈ ప్రాంతాలకు రక్తం చేరక మెదడు కణాలు దెబ్బతింటాయి. దీనినే వాటర్‌షెడ్ స్ట్రోక్ అంటారు. ముఖ్యంగా వృద్ధులలో, సరైన సమయంలో

చికిత్స అందకపోతే ఫలితాలు తీవ్రంగా ఉంటాయి. ఆధునిక న్యూరో ఇంటర్వెన్షనల్ టెక్నాలజీల ద్వారా, ఇప్పుడు మేము ఇటువంటి క్లిష్టమైన రక్తనాళాల సమస్యలకు సురక్షితంగా చికిత్స అందించి, రోగులు త్వరగా కోలుకోవడానికి సహాయం చేయగలుగుతున్నాం. పక్షవాతం లక్షణాలను త్వరగా గుర్తించడం వెంటనే హాస్పిటల్ కి రావడం ద్వారా ప్రాణాలను కాపాడగలిగాం. అకస్మాత్తుగా ఒక చేయి లేదా కాలు బలహీనపడటం, మాట తడబడటం, చూపు మందగించడం, లేదా తీవ్రమైన తల తిరగడం వంటి లక్షణాలు కనిపిస్తే ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా వెంటనే 'స్ట్రోక్ స్పెషలిస్ట్' ను సంప్రదించాలి అని అన్నారు.

# ట్రాక్టర్ తో ఢీకొట్టిన ఘటన హెచ్చార్సీలో ఫిర్యాదు

**హైదరాబాద్ పెన్ పవర్:** కామారెడ్డి జిల్లా, ఎల్లారెడ్డి మండలం, సోమార్పేట్ గ్రామంలో ట్రాక్టర్ తో హింసకు పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ లో ఫిటిషన్ దాఖలైంది. ఈ నెల 15న సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా ఎన్నికల్లో ఓడిపోయిన వ్యక్తులపై ట్రాక్టర్ ఎక్కించారని అదే గ్రామానికి చెందిన డాక్టర్ పైడి ఎల్లారెడ్డి కమిషన్ కు ఫిర్యాదు చేశారు. ఎన్నికల్లో ఓడిపోయిన రాజు అనే వ్యక్తి నివాసం వద్ద ఉద్దేశపూర్వకంగా.... సర్పంచ్ గా గెలిచిన కురుమ పాపయ్య సోదరుడు చిరాంజీవి ట్రాక్టర్ తో ప్రజలను ఢీకొట్టారని ఫిటిషన్ లో పేర్కొన్నారు. ఈ ఘటనలో మహిళలు , పిల్లలతో సహా ఆరుగురు వ్యక్తులపైకి గాయాలపాలయ్యారని... వారిలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారని పేర్కొన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన రాజకీయ ఒత్తిడితో పోలీసులు నిందితులను రక్షించడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కమిషన్ ఈ విషయంలో జోక్యం చేసుకొని స్థానిక పోలీసులను తక్షణ దర్యాప్తు కోసం అదేశించి.... తగిన చర్యలు తీసుకోవాలని కమిషన్ ను డాక్టర్ పైడి ఎల్లారెడ్డి కోరారు. ఈ ఘటనపై నాంపల్లి లోని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు కూడా ఫిర్యాదు చేసినట్లు వివరించారు.

# జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌పై కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ నిప్పులు




**హైదరాబాద్ పెన్ పవర్:** జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌పై కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ నిప్పులు చెరిగారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ ఓ యూజ్‌లెస్ ఫెలో.. అతనికి కామన్ సెన్స్ లేదని మండిపడ్డారు. అసలు ఏ పార్టీనో తెలియని వ్యక్తి.. మాపై విమర్శలు చేయడం సిగ్గుచేటు అని వ్యాఖ్యానించారు. నీకు దమ్ముంటే రాజీనామా చెయ్.. నీ మీద నేను పోటీ చేస్తా అని సవాలు విసిరారు.రెండేళ్లలో జగిత్యాల సమస్యల గురించి ఒక్కరోజైనా అసెంబ్లీలో ప్రస్తావించావా అని సంజయ్‌కుమార్‌ను కల్వకుంట్ల సంజయ్ నిలదీశారు. జగిత్యాల గురించి మాట్లాడే హక్కు నీకెక్కడిదని ప్రశ్నించారు. కేసీఆర్ పెట్టిన భిక్ష నీ జగిత్యాల ఎమ్మెల్యే పదవి అని వ్యాఖ్యానించారు. జగిత్యాల జిల్లా స్వప్నాన్ని కేసీఆర్ నెరవేర్చారని.. కానీ నీకు అవకాశం ఇచ్చిన కేసీఆర్‌ను, జగిత్యాల ప్రజలను మోసం చేసి స్వలాభం కోసం అధికార పార్టీలో చేరావని మండిపడ్డారు.జగిత్యాల జిల్లా ప్రజలకు కీలకమైన మెడికల్ కాలేజీ నిర్మాణ పనులు రెండేళ్లుగా నత్తనడకన నడుస్తుంటే ఏం చేస్తున్నావని సంజయ్‌కుమార్‌ను కల్వకుంట్ల సంజయ్ ప్రశ్నించారు. కోరుట్ల ప్రజలు జగిత్యాల ఆస్పత్రికి వస్తే ఎందుకొచ్చారని అంటున్నారని ఆయన మండిపడ్డారు. అసలు నీకు కామన్‌సెన్స్ ఉందా అని సంజయ్‌కుమార్‌పై ధ్వజమెత్తారు. మరి నీ నడుంనొప్పికి హైదరాబాద్ ఎందుకు వెళ్తున్నావని ప్రశ్నించారు. రేపు పొద్దున జగిత్యాల కలెక్టర్‌కు కోరుట్ల ప్రజలు ఎందుకొస్తున్నారని ప్రశ్నిస్తారా అని నిలదీశారు. జగిత్యాల జిల్లా హెడ్‌క్వార్టర్ కాబట్టి జిల్లాలోని ప్రజలందరూ వస్తారని ఆయన గుర్తుచేశారు. సంజయ్‌కుమార్ మాటలు చూస్తుంటే ఆయన రాజకీయ అభద్రతను చాటుతున్నాయని ఎద్దేవా చేశారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు అధికార మదం తలకెక్కింది: మండిపడ్డ కేటీఆర్

**హైదరాబాద్ పెన్ పవర్:** కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు అధికార మదం తలకెక్కిందని.. చంపేస్తాం అంటూ బెదిరిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. సర్పంచులకు నిధులు ఎమ్మెల్యేల దయాదాక్షిణ్యాలు కాదు.. రాజ్యాంగం కల్పించిన హక్కు అని ఆయన స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వకపోవడానికి ఎమ్మెల్యేలు ఎవరు? అవి వాళ్ళ ఇంటి సొత్తు కాదు.. వాళ్ళు ఏమన్నా సొంత ఆస్తులు అమ్మి కడుతున్నారా అని ప్రశ్నించారు.ఖానాపూర్ నియోజకవర్గంలో ఇటీవల గెలిచిన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులను హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సత్కరించారు. స్వతంత్ర అభ్యర్థులుగా గెలిచిన పలువురు సర్పంచ్‌లకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ సొమ్ములు కాంగ్రెస్ ఎమ్మెల్యేల అబ్బ సొత్తు కాదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేసి రిజర్వేషన్లను 17 శాతానికి తగ్గించిందని అన్నారు. కేంద్రం నుంచి వచ్చే రూ. 3,500 కోట్ల నిధుల కోసమే కాంగ్రెస్ హడావిడిగా ఎన్నికలు పెట్టిందని తెలిపారు. ఫైనాన్స్ కమిషన్ నిధుల్లో 70 శాతం నేరుగా గ్రామ పంచాయతీలకే వస్తాయని తెలిపారు. వాటిని ఆపే హక్కు, అధికారం ఎవరికీ లేదని స్పష్టం చేశారు. ఖానాపూర్ గడ్డపై ఎగిరేది గులాబీ జెండానే అని తెలిపారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సర్పంచ్ ఎన్నికల కోసం సీఎం ప్రచారం చేస్తున్నారని కేటీఆర్ అన్నారు. ఎన్టీఆర్, వైఎస్ఆర్, కేసీఆర్ ఏనాడూ సర్పంచ్ ఎన్నికల ప్రచారం చేయలేదు.. రేవంత్ చేస్తున్నారని విమర్శించారు. విజయోత్సవాల పేరుతో సీఎం రేవంత్ రెడ్డి గ్రామాల్లో పరోక్షంగా ఎన్నికల ప్రచారం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ వచ్చాక గ్రామాలు సంక్షోభంలోకి పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.

# ధనుర్మాసం వేళ అద్దెకు టిజిఆర్టీసీ బస్సులు



జగిత్యాల డి.ఎం కే. కల్పన

**జగిత్యాల, పెన్ పవర్::**ధనుర్మాసం ను పురస్కరించుకొని వివిధ దేవాలయాలకు దర్శనానికి వెళ్లే భక్తులకు అద్దె ప్రాతి పదికాన టిజిఆర్టీసి బస్సులను ఇస్తున్నామని ఈ సౌకర్యాన్ని ప్రయాణీకులు సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల డిపో మేనేజర్ కే. కల్పన అన్నారు. సోమవారం మీడియా తో ఆమె మాట్లాడుతూ ధనుర్మాసం ను పురస్కరించుకొని వివిధ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేయడం పరిపాటి అని ఈ నేపథ్యంలో భక్తులందరు సమిష్టిగా టిజిఆర్టీసీ బస్సును అద్దె కు తీసుకొని దర్శనాలను భద్రంగా చేసుకోవచ్చున్నారు. ఆర్టిసి బస్సులను అద్దెకు తీసుకోవాలని భావించే వారికోసం కొత్త బస్టాండ్ లోని ఎంక్వయిరీ నెంబర్ 9493310269 లో సంప్రదించాలని డి.ఎం. కోరారు.

# అమర వీరులకు నివాళు లర్పించిన గవర్నర్, భట్టి

**సికింద్రాబాద్.. పెన్ పవర్:**విజయ్ దివస్ సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లోని అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఘనంగా నివాళులు అర్పించారు. త్రివిధ దళాల అధికారులు నివాళులు అర్పించి అమరవీరులకు గౌరవ వందనం చేశారు.భారతదేశ ఔన్నత్యాన్ని కాపాడడంలో ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ కీలక పాత్ర పోషించారని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పేర్కొన్నారు. సాహసోపేతమైన నిర్ణయాలతో 1971 లో జరిగిన ఇండో పాక్ యుద్ధ రణరంగంలో భారత సైనికులు వీరోచిత పోరాటం మరువలేనిది అని కొనియాడారు. 1971లో ఈస్ట్ పాకిస్తాన్ గా కొనసాగిన బంగ్లాదేశ్ ను పాకిస్తాన్ నుండి విముక్తి కల్పించేందుకు జరిగిన భారత్ పార్క్ యుద్ధంలో భారత సైన్యం జన విజయాన్ని సాధించిన నేపథ్యంలో విజయ దివస్ జరుపుకుంటున్నట్లు తెలిపారు. విజయ్ దివస్ లో ఆనాడు యుద్ధ భూమిలో పాల్గొన్న మాజీ సైనిక అధికారులు సైనిక ఉద్యోగులు పాల్గొని నివాళులర్పించారు.

# భవనం పైనుంచి కూతురిని విసిరేసిన తల్లి

**మేడ్చల్: పెన్ పవర్:**మల్కాజ్ గిరి పోలీస్ స్టేషన్ పరిధి లోని వసంతపురి కాలనీలో దారుణ ఘటన జరిగింది. ఏడు సంవత్సరాల చిన్నారి షారోని మేరి ని కన్నతల్లి మోనాలిసా మూడో అంతస్తు బిల్డింగ్ పైనుంచి పడవేసింది. చిన్నారి తీవ్ర గాయాలతో గాంధీ హస్పిటల్ తరలించారు. చికిత్స పొందుతూ కొద్ది గంటల్లోనే చిన్నారి మృతి చెందింది. మల్కాజ్గిరి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రభుత్వ భూములను రక్షించాలి



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రభుత్వ భూములను రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉంటుందని ఎమ్మెల్యే కృష్ణారావు పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ మండలం, గాజులరామారం గ్రామంలోని సర్వే నంబర్ 307లో దాదాపు 317 ఎకరాల ప్రభుత్వ భూమిని రక్షించి ప్రజాప్రయోజనాల కోసం వినియోగించాలని కోరారు. గాజులరామారంలోని సర్వే నంబర్ 307తో పాటు కూకట్పల్లి, బాలానగర్ మండలాల పరిధిలోని సీఎస్ 14, సీఎస్ 7 కేసులలో చిక్కుకున్న వందల ఎకరాల భూములపై కూడా పూర్తిస్థాయిలో సమీక్ష జరిపి, ప్రభుత్వపరంగా సమగ్ర విధానాలతో ముందుకు వెళ్లాలని కోరారు. ఆ భూముల్లో జరిగిన అవకతవకలను వెలుగులోకి తీసుకొచ్చి అక్రమాలకు పాల్పడినవారిపై కఠినచర్యలు తీసుకోవాలని అన్నారు.